REGD. NO. A. 40

19-11-54 శుక్రవారం

ESTD: 1930
జమీన్ రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 26 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 47 |
|---|---|---|

## పెన్నపై సోమశిలవద్ద డ్యాము

నందికొండ ప్రాజెక్టును మూడుదశలుగా నిర్మించాలని సాంకేతిక సంఘం సూచించింది.

పెన్నానదిపై సోమశిలవద్ద డ్యాము నిర్మాణానికి సంబంధించి తిరుగా పరిశీలనలు జరిపి ప్రతిపాదింపవలసిందిగా ఆంధ్రప్రభుత్వం కోరబడింది.

కడప - కర్నూలు కాలువను పెద్దదిచేసి నెల్లూరుజిల్లాలోని కనుపూరు, కావలి కాలువలకు నీరు సరఫరా చేయాలని కోరింది. ఈపని మూడు సంవత్సరాలలో పూర్తిచేయవచ్చునని కమిటి అభిప్రాయం.

# త్రిశంకుస్వర్గంలో శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు!

## ఇతర ప్రజాస్వామ్య పార్టీలపట్ల కాంగ్రెస్ దృక్పథ నిర్ణయం గుంటూరులో

15 తేది ఉదయం 9-15 గంటలకు రాష్ట్రపరిపాలన గవర్నరు శ్రీ త్రివేది స్వాధీనమైంది. రాష్ట్రపరిపాలనను గవర్నరుపరం చేస్తూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అహమదాబాద్‌లో 15 ఉదయం 8-15 కు సంతకం పెట్టగా, కర్నూలులో త్రివేది 9-15 కు మంత్రివర్గ రాజీనామాను అంగీకరించారు. శాసనసభ రద్దయింది. ఎన్నికలు సాధ్యమైనంతవరకు 1955

### ఎలక్షన్ సన్నాహాలు

❋

మా రాజకీయ పరిశీలకుడు

ఫిబ్రవరి 18 తేది నుండి మార్చి 5 లోగా జరుగవలసి, మార్చి 15 తేది లోగా ఫలితాలు ప్రకటింపబడగలవని, అన్నీ అనుకూలంగా వుంటే ఏప్రిల్ 1 తేదికి క్రొత్త మంత్రివర్గం అధికారంలోకి రాగలదని త్రివేదిగారు ప్రకటించారు. నందికొండ, తుంగభద్ర

కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయ విధానం; అభ్యర్థుల నిర్ణయానికి సెలక్షన్ కమిటీని నిబంధనల ప్రకారం ఎన్నుకోవలెనా? ఎన్నుకోవలసి వుంటే అది యిప్పుడుండే జనరల్ బాడీ ఎన్నుకోవాలా, లేక క్రొత్తగా వచ్చే జనరల్ బాడీ ఎన్నుకోవాలనా? ఎన్నికల ప్రణాళిక...... మున్నగు అతి ప్రధానమైన విషయాలు యీ సమావేశంలో చర్చింపబడుతాయని తెలుస్తున్నది.

అధికార కాంగ్రెసువర్గాలలో విచారిస్తే, కాంగ్రెసు ఏ పార్టీతోనూ యెన్నికపొత్తు కుదుర్చుకోదని, కాని తమకు బలంలేని కొన్ని స్థానాలలో అభ్యర్థులను పోటీపెట్టకుండా వుంటుందని తెలుస్తున్నది. విశ్వనాధంగారి సూచనను గోపాలరెడ్డిగారు విమర్శించడములోనే కాంగ్రెసు యెట్టి పొత్తుకు సుముఖముగా లేదనేది స్పష్టమౌతున్నది. ప్రజాపార్టీని కాంగ్రెసులో కలుపుకునే ప్రయత్నం జరుగవచ్చు.

## కాంగ్రెస్ - లోక్‌పార్టీ పొత్తుకై ప్రగడ కోటయ్యగారి కృషి?

ఎగువకాల్వ, వంశధార ప్రాజెక్టులను ప్రథమ ప్రణాళికలో చేర్పించగలనని గవర్నరు ప్రకటించడం విశేషం.

మంత్రివర్గం పతనమైన 6 వ తేదినుంచి 15 వరకు, యీ 9 రోజులు రాష్ట్రంలో వుండిన రాజకీయ ప్రతిష్టంభన శాసనసభ రద్దుతో తొలగడంతో, ఎన్నికల సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఎక్కడచూచినా ఎలక్షన్ సంచలనం కనుపిస్తున్నది. అభ్యర్థులుగా వుండదలచుకున్నవారిలో ఎన్నికల జ్వరం స్పష్టంగా కనుపిస్తున్నది.

### గుంటూరు సమావేశం

ఆంధ్రలోని రాజకీయపార్టీల ఎలక్షన్ సన్నాహాల చర్చలకు గుంటూరు కేంద్రమైంది. ముఖ్యంగా యిప్పటివరకు ప్రభుత్వంలో కలిసివున్న కాంగ్రెస్, ప్రజాపార్టీల సమావేశాలు గుంటూరులో జరుగుతున్నాయి.

20, 21 తేదీలలో కాంగ్రెస్ కార్యవర్గము, సాధారణసభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీమంత్రుల సమావేశం జరుగబోతున్నది. మంత్రివర్గ పతనంతో ఏర్పడ్డ పరిస్థితులు; ఎన్నికలో యితర ప్రజాస్వామ్యపార్టీలపట్ల కాంగ్రెస్ దృక్పథం;

### ప్రకాశంగారి ముందడుగు

పార్టీలకతీతుడుగా నిన్నటివరకు రాష్ట్రపరిపాలన సాగించిన ప్రకాశంపంతులుగారు యెన్నికలు జరుగనున్న యీ సమయంలో కాంగ్రెసులో చేరి, దానికి నాయకత్వం వహించగలనని ప్రకటించడం కాంగ్రెసుకు బలాన్ని చేకూర్చుతుంది. ప్రకాశంగారు రేపు గుంటూరు సమావేశంలో కూడా పాల్గొంటున్నారు.

### త్రిశంకుస్వర్గంలో తెన్నేటి విశ్వనాధం!

ప్రకాశంగారు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో, ప్రజాపార్టీ అధ్యక్షుడుగావున్న శ్రీ తెన్నేటి విశ్వనాధంగారి స్థితి త్రిశంకుస్వర్గమై పోయింది. గతఎన్నికలలో 20 మందిసభ్యులతో ఎన్నికైన యీ పార్టీ, యీనాడు ఏడుమందికి దిగజారిపోయిందంటే, అది ఎంత దుస్థితిలో వుందేది మనకు బోధపడగలదు. వున్న ఏడుమందిలోకూడా అధ్యక్షుడు విశ్వనాధం మాట ఒకటి, కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట ఒకటి. [illegible] ప్రకటించారనుకోండి! ఇందులోకూడా కాంగ్రెస్‌లో చేరాలనేవారు అధిక సంఖ్యా

### గోపాలరెడ్డిగారు ఎన్నికలలో పోటీచేయరా?

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు వచ్చే ఎన్నికలలో పోటీజేయ బోవడం లేదని, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులుగా కాంగ్రెసుఅభ్యర్థుల విజయానికి తీవ్రంగాకృషిజేయుటకు యీ నిర్ణయం తీసుకున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

యిది యింతవరకు యదార్థమో గాని, నంజీవరెడ్డి, చంద్రమౌళి, కళా వెంకట్రావు గారలు గూడా యెన్నికలలో పోటీచేయకుండా యెన్నికల ప్రచారంలో పాల్గొని, యెన్నికల అనంతరం వీరి నలుగురిలో యెవరో ఒకరు పార్టీనాయకులుగా యెన్నికయ్యే వుద్దేశ్యం వున్నదని కర్నూలువార్త.

వీరు పోటీజేయడం చేయకపోవడం ఎట్లున్నా, వయోవృద్ధులైన ప్రకాశంపంతులు, కాళేశ్వరరావు లాంటి పెద్దలు యింకా గూడా అభ్యర్థులుగా నిలువకుండా, కాంగ్రెసు విజయానికి కృషిజేస్తే కాంగ్రెసుకు - రాష్ట్రానికి కూడా మంచిభవిష్యత్తు వుంటుంది.

తీసుగా వుంటారు. యీ పరిస్థితుల్లో ఇది ప్రత్యేకపార్టీగా మనడం సాధ్యమా అనేది ఒక ప్రశ్న.

గత ఎన్నికలనుంచి యీ పార్టీ రూపాంతరాలుగూడా గమనించదగి వుంటుంది. ప్రజాపార్టీగా ఎన్నికైన యీ పార్టీ మద్రాసు శాసనసభలో కమ్యూనిస్టులతోకలిసి అధికారానికి ప్రయత్నించింది. దీనితో కొంతమంది సభ్యులు జారిపోయ్యారు. తర్వాత సోషలిస్టు పార్టీతో చేరి ప్రజాసోషలిస్టుపార్టీ అయింది. మద్రాసు శాసనసభలో కమ్యూనిస్టుల డెమొక్రటిక్ ఫ్రంటుకు ప్రకాశంగారు నాయకుడు; శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు విశ్వనాధంగారు. ఆంధ్రరాష్ట్రావతరణంతో ముఖ్యమంత్రిత్వం స్వీకరించుటకు ప్రకాశంగారు పార్టీనుండి బయటకు వచ్చారు, విశ్వనాధంగారు మంత్రివర్గంలో చేరారు. మంత్రివర్గంలో చేరడాన్ని ప్రజాసోషలిస్టుపార్టీ వ్యతిరేకించినందువల్ల అందులోనుండి ప్రజాపార్టీ సభ్యులను విడదీసి తిరిగా ప్రజాపార్టీ నిర్మాణం గావించారు. మొన్న జరిగిన అవిశ్వాస తీర్మానం ఓటింగులో అధ్యక్షుడు ప్రతికూలంగా, కార్యదర్శి అనుకూలంగా ఓటు చేయడం జరిగింది. యింత దిగజారిపోయిన యీపార్టీ ప్రకాశంగారు కూడా లేకుండా యీనాడు ప్రత్యేకత్వ కేంద్రాన్ని నిల్పుకోగలదంటే నమ్మలేని విషయం. ప్రకాశంగారు కాంగ్రెస్ నుండి బయటకువచ్చినప్పుడు విశ్వనాధం, ప్రకాశంగారికొరకు కమ్యూనిస్టులతో

(మిగత 6-వ పేజీలో)

అన్ని వసతులకు

## నేషనల్ లాడ్జి - నెల్లూరు

(బోర్డింగ్ - లాడ్జింగ్)

★ మంచి భోజనము,
★ ఆధునిక పరికరములమర్చిన గదులు,
★ అన్ని సౌకర్యములు గలవు

| | | |
|---|---|---|
| నెలవద్ద కులమిద | భోజనం | రు. 0-9-0 |
| బోర్డింగు - లాడ్జింగు | సింగిల్ క్యారియర్ | 0-10-0 |
| ఏర్పాటున్నవి. | డబుల్ క్యారియర్ | 1-0-0 |

పి. శేషగిరిరెడ్డి,
ప్రొప్రయిటరు.

ప్రజాస్వామ్య ప్రభుత్వాలు : విశ్వాస, అవిశ్వాస నిర్ణయాలు ★★★

# ప్రజాస్వామ్యవ్యవస్థను పెంపొందించను, తరచు ఎన్నికల ప్రమాదాన్ని నివారించను ఫ్రెంచిరాజ్యాంగం ఉపకరిస్తుంది!

ఆంధ్రమంత్రివర్గం అవిశ్వాస తీర్మానంతో ఓడిపోవడంవలన, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు, అవి పనిజేసే విధానాలపై తీవ్రమైనచర్చలు, సంశయాలు ప్రారంభమైనాయి. ప్రజాస్వామ్యమంటే ఏమిటి? అది ఆచరణలో ఎట్లా పని జేస్తుంది? ఏ విధానాలను అనుసరిస్తే అది పరిపూర్ణ ప్రజాస్వామ్యమనిపించు కుంటుంది? వీటినిగూర్చి మాజీ శాసనసభ్యుడు జి. సి. కొండయ్యగారు యీ వ్యాసంలో చర్చించారు. ఇందులోని అభిప్రాయాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలేగాని, పత్రికవిగావని గమనించవలెను. —సం. జ. రై.

**శ్రీ జి. సి. కొండయ్య**

ఫ్రాన్సు, ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఏక చక్రాధిపత్య నిరంకుశత్వాలను అనుభవించిన మానవకోటి - స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వం సమానత్వం అనే నినాదముల క్రింద తిరుగుబాటు సాగించినప్పుడు ఆ పోరాట గమనంలో ప్రజాస్వామ్య విధానాలకు ఒక రూపం ఇచ్చుటకు ప్రయత్నించారు. అంతకు ముందు అనుభవించిన రాజకీయ, ఆర్థిక బానిసత్వంకన్నా మెరుగయిన విధానాలను ప్రజలు ఈ పోరాటముల ద్వారా సాధించారు. దీనివలన ప్రభుత్వ నిర్వహణలో ప్రజలు భాగస్వాములయ్యే అవ [illegible]

[illegible]

ప్రజాస్వామ్య వ్యవస్థల సంపూర్ణ జ్ఞానలోపం ప్రజల [illegible]

[illegible]

ఇట్టి నిరంకుశ ప్రభుత్వ యంత్రాంగంస్థానే ఏర్పడవలసిన ప్రభుత్వం ఎట్లావుండాలి? [illegible]

[illegible]

● 10-వ పేజీలో

సోమశిల ప్రాజెక్టుసంఘం

గత వారం వసూళ్లు

| | |
|---|---|
| శ్రీ [illegible] రెడ్డిగారు | రు 100 |
| ,, [illegible] రెడ్డిగారు | ,, 50 |
| ,, [illegible] రెడ్డిగారు | ,, 100 |
| ,, [illegible] రామిరెడ్డి సోదరులు | ,, 300 |
| ,, [illegible] రైతులు | ,, 175 |
| | రు 725 |

[illegible]

● 10 పేజీలో

నెల్లూరు జిల్లాలో ★★★

## క్రొత్త నియోజక వర్గాలు

ఇండియా ప్రభుత్వం డీలిమిటేషన్ కమిషన్ వారిచే తుదిసారి నిర్ణయించబడిన ఆంధ్రలో అసెంబ్లీ నియోజకవర్గ వివరాలను జిల్లాలవారీగా యీ క్రిందయిస్తున్నాము.

మొత్తం ఆంధ్రరాష్ట్రానికి 196 అసెంబ్లీ స్థానాలు నిర్ణయించబడినవి. ఈ 196 లో హరిజనులకు 27 స్థానాలు, కొండజాతులకు 5 స్థానాలు కేటాయించబడ్డాయి.

1951 లెక్కల ప్రకారం ఆంధ్రరాష్ట్రం జనాభా 2 కోట్ల 5 లక్షల 7 వేలమంది. వీరిలో దాదాపు కోటిమంది ఓటరులున్నారు. సగటున 1,04,632 మందికి ఒక అసెంబ్లీ సీటు వుంటుంది.

జిల్లాలవారి సీట్ల వివరాలు

| జిల్లా | మొత్తం సీట్లు | హరిజన స్థానాలు | కొండ జాతులు |
|---|---|---|---|
| శ్రీకాకుళం | 20 | 2 | 2 |
| విశాఖపట్నం | 20 | 2 | 2 |
| తూర్పు గోదావరి | 23 | 4 | 1 |
| పశ్చిమ గోదావరి | 16 | 3 | — |
| కృష్ణా | 17 | 2 | — |
| గుంటూరు | 25 | 1 | — |
| నెల్లూరు | 17 | 3 | — |
| చిత్తూరు | 17 | 3 | — |
| కడప | 11 | 1 | — |
| అనంతపురం | 14 | 3 | — |
| కర్నూలు | 16 | 2 | — |
| | 196 | 26 | 5 |

అన్ని జిల్లాలలోకి గుంటూరు జిల్లాలో హెచ్చు స్థానాలు (25), కడప జిల్లాలో తక్కువ స్థానాలు (11) వున్నాయి.

### నెల్లూరుజిల్లా

నెల్లూరుజిల్లాలో శాసనసభ నియోజక వర్గాల నిర్ణయం కడపటిసారిగా జరిగి, ప్రకటింపబడింది.

[illegible]

● 10-వ పేజీలో

విటా-అశోక

స్త్రీల పాలిటి వరప్రసాదిని

శ్వేతరక్తప్రదరము — ఋతుశూలలు — ఋతుబద్ధము — నడుమునొప్పి — నిద్ర లేకుండుట — బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధులు పోగొట్టి బానిసక్తిగా పనిచేయును.

వెల సీసా 1కి 2—8—0 రు




సింహపురి ఫార్మసూటికల్స్ నెల్లూరు

## పంచాయితీలలో ఖాళీపడిన స్థానాలకే ఎన్నికలు

## ఇందుకూరుపేట పోలీసు

6-11-54

8-11-54

9-11-54

పల్లిపాడు

10-11-54

11-11-54

13-11-54

## జిల్లా కాంగ్రెసువారికి

# నెల్లూరు ముచ్చట్లు

( విమర్శకుడు )

### ఓటర్లకు విజ్ఞప్తి

## బసవరాజు రాకలో మార్పు

## ఏ. టి. లింగరాజుగారి వింత వాదం

18-11-1954

# ప్రొహిబిషన్ విషయంలో ఇందుకూరు పేట పోలీస్ శ్రద్ధ

# నెల్లూరుజిల్లాలో ఎలక్షన్ సంచలనం

## డి. యస్. రెడ్డిగారి రాక

## అవీ - ఇవీ

## దేవరాయపల్లె హత్య కేసులో ముద్దాయికి ఉరిశిక్ష

# జిల్లాకాంగ్రెసుకు సూచన

—మా ఎలక్షన్ విలేకరి

## ఎలక్షన్ సన్నాహాలు

(మొదటిపేజీ తరువాయి)

## నీటిమట్టం

| | |
|---|---|
| [illegible] | 16.1 అ. |
| [illegible] | 18.85 ,, |
| [illegible] | 9.3 ,, |

## లోక్‌పార్టీతో సంప్రతింపులు?

## కాంగ్రెస్, కమ్యూనిస్టేతర ప్రజాస్వామ్య పక్షం?

## కొమ్మారెడ్డి కాంగ్రెసులో చేరుతాడా?

34 సంవత్సరముల అనుభవముగల

రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు)

కుష్ఠు-బొల్లి వైద్య ...

బ్రాంచి: కావలివీధి - నెల్లూరు

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. No. 62 of 1954.

—ఆర్. వి. గోవిందరావు,

కావలి డి॥ మున్సిఫ్ కోర్టులో

నెల్లూరులో — 24-11-54 నుండి

ఇండియన్ నేషనల్ సర్కస్




స్వతంత్ర పార్కులో

